# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# వికారాబాద్

గురువారం 26 అక్టోబర్ 2023
THURSDAY, OCTOBER 26, 2023

VIKARABAD

పేజీలు : 12
PAGES


## మా బాధలు మీకొద్దు...



కర్ణాటక రైతులం కాంగ్రెస్‌ను నమ్ముకొని మోసపోయాం. మాలాగా తెలంగాణ రైతులు మోసపోయి బాధలు పడొద్దు. కాంగ్రెస్ ఎక్కడుంటే అక్కడ కరువే. తెలంగాణ ప్రజలు ఆలోచించి ఓటేయాలి. నాకు 40 ఎకరాల పొలం ఉన్నది. ప్రతి సంవత్సరం కంది, జొన్న, శెనగ వంటి పంటలు పండిస్తుంటా. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు ఎటువంటి పథకాలు అందడం లేదు. చెరువులు, కుంటలు పూర్తిగా కనుమరుగయ్యాయి. బోరు నీళ్లతో పంటలు పండిద్దామంటే.. కరెంట్ ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో ఆ దేవుడికే తెలుసు. ఎరువులు, విత్తనాలు కూడా సరిగా అందుబాటులో ఉండడం లేదు. తెలంగాణలో మిషన్ కాకతీయతో చెరువులను పునరుద్ధరించారు. దీంతో నీటి నిల్వసామర్థ్యం పెరిగి చెరువులు, కుంటలు నిండుగా దర్శనమిస్తున్నాయి. సకాలంలో పెట్టుబడి అందడం, పుష్కలంగా నీరు ఉండడంతో తెలంగాణ రైతులు దర్జాగా పంటలు పండిస్తున్నారు. మా రాష్ట్రంలో కనీసం రైతు బీమా కూడా అమలు చేయడం లేదు. రైతుకు ఏమైనా జరిగిందంటే కుటుంబం ఆర్థికంగా బాధ పడాల్సిందే. దేశం మొత్తంలో తెలంగాణ రైతులే అదృష్ట వంతులు. తెలంగాణ మాదిరిగా కర్ణాటకలో రైతులకు ఎలాంటి ప్రత్యేక పథకాలు లేవు. కాంగ్రెస్ అంటే కరువు.. సీఎం కేసీఆర్ అంటే సంక్షేమం.. తెలంగాణ ప్రజలు ఓటేసేముందు ఒక్కసారి ఆలోచించాలి. కాంగ్రెస్ 'గ్యారంటీ'లేని మాటలను నమ్మి మోసపోయి.. బతుకులను ఆగం చేసుకోకండి. ఒక్కరోజు వేసే ఓటు ఫలితాన్ని ఐదేండ్లు అనుభవించాల్సి ఉంటుంది.

**- నరేశ్, రైతు, కొంతన్‌పల్లి గ్రామం, కర్ణాటక రాష్ట్రం**



కొడంగల్‌లో ర్యాలీ తీస్తున్న కన్నడ రైతులు

# కాంగ్రెస్ మోసం గ్యారంటీ

## మేమే సాక్ష్యమంటున్న కన్నడ రైతులు

- కాంగ్రెస్ పాలనలో మా బతుకులు ఆగమవుతున్నయ్
- ఐదు పద్దుల హామీలు బూటకం.. కరెంటు లేక ఎండుతున్న పంటలు
- మేము కాంగ్రెస్‌ను నమ్మి గోస పడుతున్నాం.. మీరు నమ్మొద్దు
- కొడంగల్‌లో ప్లకార్డులు ప్రదర్శిస్తూ కర్ణాటక రైతుల ర్యాలీ
- అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులు

సెంటర్ స్ప్రెడ్‌లో..

కర్ణాటకలో కాంగ్రెస్ ఐదు పద్దుల హామీలన్నీ బూటకమని.. తెలంగాణలోనూ గ్యారంటీ స్కీమ్‌ల పేరిట మోసం చేసేందుకు యత్నిస్తున్నదని.. ఇదంతా నమ్మి మోసపోవద్దని కన్నడ రైతులు చెబుతున్నారు. బుధవారం కర్ణాటకలోని కొంతన్‌పల్లి, మల్లాబాద్, సిలార్ కోట్రికె, నాడెపల్లి, పాకాల్, కానడగడ్డ తదితర ప్రాంత రైతులు వికారాబాద్ జిల్లా కొడంగల్ పట్టణంలో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. కర్ణాటకలో కాంగ్రెస్ పని తీరుపై ప్లకార్డులను ప్రదర్శించారు. 'మా రాష్ట్రంలో కాంగ్రెస్ ఏ ఒక్క ఎన్నికల హామీనీ నెరవేర్చడం లేదు.. ముఖ్యంగా రైతుల బతుకులు ఆగమవుతున్నాయి.. మేము నమ్మి గోసపడుతున్నాం.. మీరు నమ్మొద్దు' అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎన్నికల్లో వ్యవసాయానికి 7 గంటల కరెంట్ సరఫరా చేస్తామని చెప్పిన కాంగ్రెస్.. కేవలం 3 గంటల మాత్రమే ఇస్తున్నదన్నారు. దీంతో సరిపడ నీరు లేక పంటలు ఎండుతున్నాయన్నారు. ఓటేసి కాంగ్రెస్‌ను గెలిపిస్తే అన్నదాతల జీవితాలతో చెలగాటమాడుతున్నదని, తెలంగాణ రైతులు కూడా మోసపోకూడదనే ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రజలు ఎంతో అదృష్ట వంతులని, సీఎం కేసీఆర్ అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలను అందిస్తున్నారన్నారు. కాంగ్రెస్ వస్తే చీకటి రోజులేనని.. అద్భుత పథకాలు అమలు చేస్తున్న బీఆర్ఎస్‌ను వదులుకోవద్దని సూచించారు. కర్ణాటకలో కాంగ్రెస్ పాలన వాస్తవ పరిస్థితులను తెలంగాణ ప్రజలకు చెప్పుకోవడానికి వచ్చిన రైతులను కాంగ్రెస్ నాయకులు అడ్డుకోగా.. స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

–కొడంగల్, అక్టోబర్ 25




మంత్రి మహేందర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే నామినేషన్‌కు ఆర్థిక సాయం అందజేస్తున్న రిటైర్డ్ టీచర్

## సంక్షేమమే శ్రీరామ రక్ష

- అభివృద్ధి పనులే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి
- కాంగ్రెస్, బీజేపీల మాయమాటలు నమ్మొద్దు
- భూగర్భ వనరులు, గనులు, సమాచార శాఖల మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి
- దోమలో అట్టహాసంగా ఆత్మీయ సమ్మేళనం
- పాల్గొన్న చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, పరిగి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

7

## రేవంత్.. ముందు నాపై గెలువు

"రేవంత్.. దమ్ముంటే ముందు నాపై పోటీ చేసి గెలువు.. సీఎం కేసీఆర్‌కు నువ్వు అసలు పోటీనే కాదు.." అని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి మాటలకు ఘాటుగా సమాధానమిచ్చారు. అప్పట్లో ఓటుకు నోట్లిస్తూ పట్టుబడ్డ రేవంత్.. ఇప్పుడు రూ.300 కోట్లతో పీసీసీ పదవిని కొనుక్కొని, సీట్ల అమ్మకంతో వ్యాపారం చేస్తున్నాడని ఆరోపించారు. ఎమ్మెల్యేగా కొడంగల్ ప్రజలను పట్టించుకోకుండా హైదరాబాద్‌కు పరిమితమై భూ కబ్జాలు, బ్లాక్‌మెయిల్ దందాలకు పాల్పడిన రేవంత్‌కు 2018లో ప్రజలు ఘోర పరాజయాన్ని అందించి బుద్ధి చెప్పారన్నారు. మరోసారి గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. నమ్మిన వారికి సీట్లు కేటాయించకుండా డబ్బులు తీసుకొని సీట్లు కేటాయించడంతో సొంత పార్టీ సీనియర్ నాయకులు రేవంత్‌ను ఛీ కొడుతున్నారన్నారు.

- కొడంగల్, అక్టోబర్ 25

- సీఎం కేసీఆర్‌కు నువ్వు పోటే కాదు
- మంత్రి కేటీఆర్ చొరవతో కొడంగల్ అభివృద్ధికి భారీగా నిధులు..
- అప్పట్లో ఓటుకు నోటు.. ఇప్పుడు సీటుకు నోటు రేవంత్ వ్యవహారం..
- 2018 ఎన్నికల్లో ఘోర పరాజయం.. మరోసారి ఓటమి తప్పదు
- విలేకరుల సమావేశంలో కొడంగల్ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

8



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కొడంగల్ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి